
# గులాబీ చెక్కిళ్ళు!

## మాచిరాజు కామేశ్వరరావు

## అడల్ట్స్ ఓన్లీ!



నవరసాల్లో శృంగారానిది మొదటి స్థానం! ఈ చరాచర సృష్టి అంతా శృంగార రసాధిదేవత వరప్రసాదం. మన దైనందిన జీవితంతో విడదీయ లేని బంధంగల శృంగార రసాన్ని ఆ గౌరవంతోనే చూడాలిగానీ మలినం ఆపాదించకూడదు. అలసి సొలసి ఇల్లు చేరిన పతితలకో పన్నీటి జల్లు!

ఆ గులాబీ చెక్కిళ్ళు-పాల మీగడలో రోజారేకులు చిదిమినట్లు!

కాశ్మీరీ యాపిల్ పండు మెరుపు, జైపూర్ పాలరాతి నునుపు, లత-చూపరుల కళ్ళు చెదరకొడుతూ!

సందేహం లేదు!

తను పరిమళే!

ఆ పేరు తలుచుకోగానే సారథి గుండెల్లో మల్లెల సుగంధాలు! కౌమార దశలోని తీయని స్మృతులు!

అతని ఆలోచనలతో పనిలేనట్లుగా చీకట్లో రైలు గమ్యం వెతుక్కుంటూ పరుగులు తీస్తోంది!

నుదుటిమీది ముంగురులు అందంగా వెనక్కితోసుకుంటూ కిటికీలోంచి చీకట్లోకి చూస్తోంది పరిమళ!

పరిమళను చూసి పదహారేళ్ళయింది!

మనిషి కొద్దిగా ఒళ్ళు చేసి, మరింత రంగుతేరి మునపటికన్నా ఆకర్షణీయంగా వుంది! ముఖ్యంగా కుడిబుగ్గమీది పెసరగింజంత పుట్టుమచ్చ లైటు వెలుగులో మెరుస్తూ ముద్దొచ్చేలా వుంది!

ఆమె పక్కనే మూడేళ్ళపాప తల్లి అందాలన్నీ పుణికిపుచ్చుకుని!



పాపగోల పడలేక బెర్త్ క్రిందనుంచి ఎయిర్‌బ్యాగ్ ముందుకులాగి, అందులోంచి బిస్కట్ పాకెట్ పైకి తీసింది పరిమళ.

అలా వంగినప్పుడు గులాబీరంగు జార్జెట్‌చీర పమిటజారి, జాకెట్‌లోంచి పుష్టిగా, ఆరోగ్యంగా, నిండుగావున్న ఆమె పూర్ణకుంభాలు సారథి కళ్ళు జిగేల్ మనిపించాయి.

అతనికి ఎంతో గర్వంగా వుంది.

ఇంతటి అపురూప సౌందర్యరాశి చిన్నతనంలో తనంటే పడి చచ్చిపోయేది!

తండ్రి ట్రాన్స్‌ఫర్ వల్ల పదో క్లాసులో వుండగా నెల్లూరు రావడం జరిగింది సారథికి!

మొదటిరోజు స్కూల్ నుంచి వస్తున్నప్పుడు పెద్ద పెద్ద కళ్ళతో, పచ్చని పసిమితో, గులాబీచెక్కిళ్ళ అందమైన అమ్మాయిని ఊరకుక్క తరుముతూంటే, రాయితో బెదిరించి ఆ కుక్కను దూరంగా తోలేశాడు సారథి.


''నువ్వు ఆ కుక్కను తోలేయకపోతే నా ప్రాణాలు పోయివుండేవి, తెలుసా? నాకు కుక్కంటే చచ్చేంత భయం!'' అంది ఆ అమ్మాయి చెమటలు పట్టిన మొహాన్ని పరికిణీ ఎత్తి తుడుచుకుంటూ.

మర్నాడు పక్కింట్లో గులాబీలు కోస్తున్న ఆ అమ్మాయిని చూసి ఆశ్చర్యపోయాడు సారథి.

''ఇదే మా ఇల్లు-ఈ గులాబీ చెట్లన్నీ నేనే వేశాను! మీరు హైదరాబాద్ నుంచి వచ్చారట కదా!'' అంది ఆ అమ్మాయి కళ్ళు చక్రాల్లా తిప్పుతూ.

''నా పేరు పరిమళ. మీస్కూలే! ఏడోక్లాస్'' సారథి ఏమీ మాట్లాడకపోయేసరికి మళ్ళీ తనే అంది.

''నా పేరు సారథి. ట్వైంత్ క్లాస్!'' కొంచెం గర్వంగా అన్నాడు సారథి!



Aకార్టూన్

''నీ బుగ్గలు గులాబీరంగులో ఉన్నాయి కదా! ఆ ఎల్లోరోజ్ పెట్టుకుంటేనే కొట్టవచ్చినట్లు కనబడుతుంది!'' సారథి మాటలకి పింక్ రోజ్ తుంచబోతున్న పరిమళ ఎల్లోరోజ్ కోసి, జడలో తురుముకుంటూ లోపలికి వెళ్ళిపోయింది!

అలా వాళ్ళ పరిచయానికి అంకురార్పణ జరిగింది!

నెల తిరక్కుండానే ఇద్దరిమధ్యా విడదీయరాని స్నేహం-అంతకు మించి ఆకర్షణ!

ఇద్దరూ చెరువుగట్టుమీది ఇరుగాళమ్మ గుడిలో రోజా సాయంత్రాలు కలుసుకునేవారు! గుడిపక్కన మెట్లమీద చెరువు నీళ్ళల్లోకి కాళ్ళు వ్రేలాడేసుకుని! అస్తమిస్తున్న సూర్యుడిని, చెరువులో ఎగిరిపడే చేపల్ని, దూరంగా ఎగిరే కొంగల బారుల్ని చూస్తూ ఏవేవో కబుర్లు చెప్పుకునేవారు!

''మా అమ్మ కన్నా, నాన్నకన్నా, అన్నయ్య కన్నా కూడా నువ్వంటే నాకిష్టం!'' అనేది పరిమళ.

''ఎందుకు?'' ఆశ్చర్యంగా అడిగేవాడు సారథి.

''ఏమో!''

ఆ చెరువు గట్టు మీద గుడి వెనక వైపు ఎవరూ కనిపించేవారు కారు! అక్కడ పరిమళతో రకరకాల ఆటలు ఆడేవాడు సారథి!

''నువ్వు చెరువులో పడి మునిగిపోయావట-నేను డాక్టర్‌నట!'' అంటూ ఆమెను పడుకోబెట్టి, అప్పుడప్పుడే కొత్త అందాలు సంతరించుకుంటున్న ఆమె ఎద భాగాన్ని చూస్తూ, నీళ్ళు కక్కించే ప్రయత్నం చేస్తున్నట్లుగా పొట్టను నొక్కేవాడు!

''నీ కాలిలో ముల్లు దిగిందట!'' అంటూ ఆమె కాలు ఎత్తి పట్టుకుని మెత్తని ఆమె అరికాలులో కితకితలు పెట్టేవాడు.

''నీ నడుం బెణికిందట!'' అంటూ ఆమెను బోర్లాపడుకోబెట్టి నిండుతనాన్ని సంతరించుకుంటున్న పిరుదుల్ని తొడల్ని మృదువుగా నొక్కేవాడు.

''ఇవన్నీ వద్దు! నా దగ్గరగా కూర్చుని కబుర్లు చెప్పు!''

సారథి చేసే పనులకి ఇబ్బందిగా అనిపించేది పరిమళకి!

సారథి కళ్ళు ఎప్పుడూ ఆమె గులాబీ చెక్కిళ్ళమీదే!

''నీ బుగ్గలు ఎంత బావుంటాయో తెలుసా మెరుస్తూ!''

''నా గురించే ఎప్పుడూ మాట్లాడతావు! నీ గురించి చెప్పు. పెద్దయ్యాక ఏం చేస్తావు?'' సారథి చూపును తన బుగ్గల నుంచి మళ్ళించాలని విశ్వప్రయత్నం చేసేది పరిమళ.

అయితే ఆమె ప్రయత్నం ఫలించేది కాదు!

''ఓసారి నీ బుగ్గల్ని ముద్దుపెట్టుకోవాలి!''

''ఛీ..ఎంగిలి!''

''ఒక్కసారి..ఒకే ఒక్కసారి..ముద్దుపెట్టుకోనీయవూ''

''ఊహూ''

''నేను ఊరుకోను-నువ్వొద్దన్నా ఆగేది లేదు!''

''అచ్చి-వొద్దని ఎన్నిసార్లు చెప్పాలి? నీ మాటలు బావుంటాయి గానీ-పనులే పాడువి! బాడ్‌బాయ్‌వి!''

''అయితే నాతోమాట్లాడకు!'' కోపంగా లేచి ఇంటికి వెళ్ళిపోయాడు సారథి.

వారం రోజుల పాటు పరిమళ మాట్లాడించడానికి ఎన్నిసార్లు ప్రయత్నించినా మొహం తిప్పేసుకున్నాడు. తనతో మాట్లాడమని పరిమళ బ్రతిమలాడింది-కళ్ళనీళ్ళు పెట్టుకుంది! నీ స్నేహం లేకుండా బతకలేనంది!

''అయితే మరి నీ బుగ్గలమీద ముద్దు...''

సారథి మాటలు పూర్తికాకుండానే ప్లేగ్రౌండ్‌లోంచి క్లాస్‌రూంలోకి వెళ్ళిపోయింది పరిమళ.

ఆ సాయంత్రం ఒంటరిగా ఇరుగాళమ్మగుడి మెట్లమీద కూర్చుని వున్న సారథి మొహానికి దగ్గరగా తన చెక్కిళ్ళు నుంచింది పరిమళ!

మళ్ళీ ఆ అవకాశం రాదన్నట్లుగా గట్టిగా ఆమె బుగ్గలు కొరికేశాడు సారథి!

ఆ చెక్కిళ్ళ మాధుర్యం ఏమిటోగానీ మాటిమాటికి ముద్దులు కావాలనేవాడు!

నలుగురికీ ఆ విషయం తెలియకూడదని ఒక కోడ్ భాష కూడా కనిపెట్టాడు.

స్కూల్లో ఇంట్రవెల్ టైంలో పరిమళ చుట్టూ ఎవరయినా వుంటే ''నీ బుగ్గలకి ఏదో అంటుకుంది'' అంటాడు.

పరిమళకి ముద్దు ఇవ్వడం ఇష్టంలేకపోయినా, ఏదైనా కారణం చేత వీలు కాకపోయినా, ''వుంటే వుండనీయ్!'' అంటుంది.

లేదంటే ''కడుక్కుంటానులే!'' అంటుంది.

ఆ జవాబు వస్తే సారథి స్కూల్ వెనకసైడ్ బాత్‌రూమ్‌ల పక్కన వున్న చింతచెట్టు పక్కన వెళ్ళి నిలబడేవాడు.

మొహం కడుక్కునే వంకన ఆ వైపునకు వచ్చి పరిమళ సారథికి ముద్దు ఇచ్చి వెళ్ళిపోయేది!

పది నెలల వాళ్ళ ముద్దుల స్నేహానికి, తండ్రికి ప్రమోషన్ వచ్చి వైజాగ్ ట్రాన్స్‌ఫర్ అవడంతో తెరపడింది! మళ్ళీ పదహారేళ్ళ

## A జోక్స్

### కొనేస్తాడేమో?

**ఒక రైతు తన పదేళ్ళకొడుకును ఓసారి తనతో సంతకు తీసుకెళ్ళి, ఆవును బేరమాడుతూ, ఏదయినా కొనుక్కునే ముందు ఏవిధంగా అన్ని భాగాలూ తడిమి చూడాలో బోధపరిచాడు. అది జరిగిన కొంతకాలం తర్వాత, ఆ పిల్లవాడు తండ్రి పనిచేసుకుంటున్న చోటికి పరుగెత్తుకుంటూ వచ్చి, ''నాన్నా, నాన్నా, అక్కను మన పాలేరు సీతిగాడు కొనేస్తాడనుకుంటాను!'' అని చెప్పాడు.**

-శ్రీవాసవ్య (విజయవాడ)

★★★

### మోసం

**''మన పెళ్లి అయిన తర్వాతే శోభనం! తెల్సిందా శేఖర్!'' చెప్పింది రజని.**

**''సాధారణంగా అంతేకదా డియర్, అయినా నీకెందుకొచ్చిందా అనుమానం!'' అడిగాడు శేఖర్.**

**''ఇంతకుముందు ఈ విషయంలో గోవిందు అటుదిటు చెప్పి నన్ను మోసం చేసాడులే''**


-ఎ.రవీంద్రకుమార్ (వైజాగ్)

తరువాత పరిమళ ఇదే కనిపించడం!

ఆలోచనలో పడి సారథి గమనించలేదు. టైం తొమ్మిదవుతోంది! అప్పుడే పై బెర్త్‌ల వాళ్ళు ఎక్కేసి పడుకున్నారు!

బయట హోరున వర్షం!

పరిమళ బాక్స్‌లోంచి పూరీలు తీసి పాపకి తినిపిస్తోంది! యధాలాపంగా సారథికేసి చూసి, "కనీసం, రెండు పూరీలయినా తినాలి! లేకపోతే మళ్ళీ రాత్రి ఆకలంటావు!" అంటూ బలవంతంగా జామ్ అద్దిన పూరీ ముక్క పాపనోటికి అందించింది.




"మీకు పూరీలంటే ఇష్టం కదూ!" అప్రయత్నంగా ఆ మాటలు సారథి నోటి వెంట వచ్చాయి!

విచిత్రంగా సారథి కళ్ళల్లోకి చూసింది పరిమళ!

"గులాబీ పూలంటే ఇష్టం-గులాబ్‌జామ్‌లంటే ఇష్టం! ఎస్. జానకి పాటలంటే ఇష్టం- వాణిశ్రీ సినిమాలంటే ఇష్టం-సాయంత్రాలు చెరువుగట్టుమీద గడపడం అంటే ఇష్టం!" కొంటెగా నవ్వుతూ చెప్పుకుపోతున్నాడు సారథి.

పరిమళకి అయోమయంగా వుంది. "నా ఇష్టాలన్నీ మీకెలా తెలుసు?.. మీరు.. మీరు.."

"చెప్పుకో-ఇంకా గుర్తుకు రాలేదా?"

"సారథి కదూ! నువ్వు సారథివేనా?" సంభ్రమంగా అడిగింది పరిమళ!

"అవును-గుర్తుపట్ట లేనంతగా మారిపోయానా?"

"పూర్తిగా మారిపోయావు. ఆ మీసాలూ, గడ్డాలూ, కళ్ళజోడు- ఒళ్ళు కూడా బాగానే వచ్చింది!" క్రింద నుంచి పైదాకా సారథిని పట్టి పట్టి చూస్తూ ఆనందంగా నవ్వింది పరిమళ!

సారథి మీద ఆమె మాటలు మత్తుమందులా పనిచేస్తున్నాయి! అతని కళ్ళన్నీ ఆమె గులాబీ చెక్కిళ్ళమీదే! ఇప్పుడు వాటి మాధుర్యం మరింతగా పెరిగి వుంటుంది! సారథికి ఆమెను తాకాలని వుంది! ముఖ్యంగా ఆ గులాబీ చెక్కిళ్ళని ముద్దులతో ముంచెత్తాలనివుంది! తనకి తెలుసు-పరిమళకి తనంటే ప్రాణం! తాము విడిపోయేనాటికి పరిమళకి పన్నెండేళ్ళు! ముద్దుల భాగోతం తనికి తప్పక గుర్తుంటుంది! తను పనికిమాలిన కబుర్లతో విలువైన కాలాన్ని వృధా చేయకూడదు!

ఆమె కళ్ళల్లో ఇంతకుముందులేని మెరుపు!

"ఎక్కడికి ప్రయాణం? ఏం చేస్తున్నావ్? అత్తారు ఏవూరు? పిల్లలెంతమంది? ఏం జాబ్ చేస్తున్నావ్? ప్రస్తుతం ఉండేది ఎక్కడ?" ప్రశ్నల వర్షం కురిపించింది పరిమళ.

ఆ ధాటికి తట్టుకోలేనట్లుగా బయట వర్షం ఆగిపోయింది.

ఆమె ప్రశ్నలన్నింటికీ ఓపికగా జవాబు చెప్పాడు సారథి!

తను అన్నయ్య కొడుకు బారసాలకి విశాఖ వెళ్ళివస్తోందట! భర్త హైదరాబాద్‌లో బ్యాంక్ ఆఫీసరట! భర్తకి ఏదో మీటింగ్‌లుండటం వల్ల ఫంక్షన్‌కి తనొక్కత్తే వెళ్ళి వస్తోందట.

"చూశావా, ఏడాదిగా ఒకే ఊళ్ళో వున్నా ఇంతకాలంగా కలవలేకపోయాం!" సారథి.

"ఇప్పటికయినా కలుసుకోగలిగినందుకు సంతోషిద్దాం!" పల్చగా నవ్వింది పరిమళ.

కంపార్ట్‌మెంట్‌లో అంతా పడుకున్నారు!

ఆమె అందించిన పూరీలు తిని, మజ్జిగ తాగాడు సారథి!

పడుకున్న పాపకు దుప్పటి కప్పి, సారథితో మాటల్లో పడింది పరిమళ! ఎవరికీ ఇబ్బంది కలగకుండా ఇద్దరూ గుసగుస మాట్లాడుకుంటున్నారు-స్కూలు గురించి, మాస్టార్లను గురించి, ఇతర ఫ్రెండ్స్‌ని గురించి!

సారథి మీద ఆమె మాటలు మత్తుమందులా పనిచేస్తున్నాయి! అతని కళ్ళన్నీ ఆమె గులాబీ చెక్కిళ్ళమీదే! ఇప్పుడు వాటి మాధుర్యం మరింతగా పెరిగి వుంటుంది! సారథికి ఆమెను తాకాలని వుంది! ముఖ్యంగా ఆ గులాబీ చెక్కిళ్ళని ముద్దులతో ముంచెత్తాలనివుంది! తనకి తెలుసు-పరిమళకి తనంటే ప్రాణం! తాము విడిపోయేనాటికి పరిమళకి పన్నెండేళ్ళు! ముద్దుల భాగోతం తనికి తప్పక గుర్తుంటుంది! తను పనికిమాలిన కబుర్లతో విలువైన కాలాన్ని వృధా చేయకూడదు! తను కావాలంటే పరిమళ వద్దనదు!

సారథికి ఎలా ప్రొసీడ్ కావాలో అర్థం అవడం లేదు! ఉద్వేగంతో నుదుటన చెమటలు.

"నీ బుగ్గలకేదో అంటు కుంది!" అప్రయ త్నంగా చిన్నప్పటి ముద్దుల కోడ్ అతని నోటి వెంట బయటకు వచ్చింది.

"పాప కళ్ళ కాటుక కావొచ్చు!" పమిట చెంగుతో బుగ్గలు తుడిచేసుకుంది పరిమళ.

"అన్నట్లు నన్ను ముద్దు పెట్టుకోడానికి ఈ మాటే నలుగుర్లో అనేవాడివి కదూ!" హఠాత్తుగా అడిగింది పరిమళ.

ఫరవాలేదు- మగవాడైన తనే మొహమాట పడు తున్నాడు- పిల్లతల్లయినా తనే ఫాస్ట్‌గా వుంది.

ఏం జవాబు చెప్పాలో తెలియక నవ్వేశాడు.

ఆ సంగతి తెలుచుకుని పడీ పడి నవ్వింది పరిమళ! పొట్టపట్టు కుని మరీ నవ్వింది!

సారథికి ఇబ్బందిగా వుంది!

"నీకు చెల్లెళ్ళు లేకపోవడంతో ముద్దుల కోసం నన్ను బ్రతిమాలేవాడివి! మా అన్నయ్య నన్ను ఎప్పుడూ కొడుతూండేవాడు కాబట్టి ముద్దులు పెట్టుకునే నువ్వంటే నాకెంతో ఇష్టంగా వుండేది!"

పక్కన బాంబు పడ్డట్లుగా అదిరిపడ్డాడు సారథి. పరిమళ నిష్కల్మషంగా చిన్నప్పటి సంగతులెన్నో చెప్పుకుంటూ పోతోంది!

సారథికి గిల్టీగా వుంది!

ఆమె గులాబీ చెక్కిళ్ళు ముళ్ళల్లా గుండెల్లో గుచ్చుకుంటున్నట్లుగా బాధ!

★